ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు

మియాపూర్ : ప్రజావాణిలో అర్జీని స్వీకరిస్తున్న ఉప కమిషనర్ మోహన్ రెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 17: శేరిలింగంపల్లి సర్కిల్లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజలు సమస్యలతో పోటెత్తారు. సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజలలో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలంటూ సంబం ధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రధా నంగా శ్రీరాంనగర్ కాలనీ ఏ, బీ, సీ బ్లాక్ జేఏసీ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు, అసో సియేషన్ సభ్యులు, ప్రజలు స్థానికంగా ఉన్న హాస్టల్స్, ఓయో రూమ్స్, అంతర్గత రహదా రులో అక్రమ పార్కింగ్, పుట్ పాత్ ఆక్రమణ లపై అధికారులకు ఫిర్యాదు చేశారు. హాస్టళ్లు, అక్రమ పార్కింగ్ లతో శ్రీరాంనగర్ కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా రని, మంచి నీళ్ల ట్యాంకర్లు వచ్చుటకు ఇబ్బం దిగా ఉందని,వారిమీద తాగుచర్యలు తీసు కొని పుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 14 ఫిర్యాదులు అందగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 12 అందడం జరిగిందని శేరిలిం గంపల్లి సర్కిల్ అధికారులు తెలిపారు.

కూకట్‌పల్లి జోన్‌లో 10 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 17 : కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణికి 10 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 7 , ఇంజనీరింగ్ విభాగా నికి 1 , ఉద్యానవనం విభాగానికి 2 ఫిర్యాదు లు వచ్చినట్లు తెలిపారు. అలాగే మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి లో 2 ఫిర్యాదులు రాగా.. వచ్చిన 2 ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ విభాగానివేనని డిసి వంశీకృష్ణ తెలిపారు. కూకట్పల్లి సర్కిల్లో నిర్వహించిన ప్రజావాణిలో 3 ఫిర్యాదులు రాగా.. టౌన్ ప్లానింగ్ విభాగానికి 3 ఫిర్యాదు వచ్చినట్లు డిసి గంగాధర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీ లించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని అధికారులు తెలిపారు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్లు నిర్మించండి

జగద్గిరిగుట్ట, మార్చి 17: రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లోని 4 వీధుల్లో సిమెంట్ రోడ్డు వేయాలని వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు లక్ష్మీనాథ్ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. డ్రైనేజీ వేసి రోడ్డు నిర్మించలేదు. నాలుగు వీధుల్లో సమస్యతో విద్యార్థులు సమీప కాలనీలో వాసులు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ప్రస్తావించారు.

భూకబ్జాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో చోటు చేసుకుంటున్న భూకబ్జాలపై చర్యలు తీసుకో వాలని సీపీఐ నాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టర్ గౌతమ్‌కు ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. సర్వే నంబర్లు 307, 326, 239, 342 లోని ప్రభుత్వ భూ ములు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఫిర్యాదులో ప్రస్తావిం చారు. ప్రభుత్వ భూములు సంరక్షణకు ఫెన్సింగ్ వేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పినట్లు నేతలు తెలిపారు. సీపీఐ ప్రతినిధులు ఉమా మహేశ్, స్వామి నరసింహారెడ్డి, బాబు, ఇమామ్ జంబులు పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

మియాపూర్, మార్చి 17: చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఉపకమీ షనర్ మోహన్ రెడ్డి పలు విభాగాల అధికారు లతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి విన తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఉపకమిషనర్ మాట్లా డుత్యూ. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు ఇచ్చే వినతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా విభా గాల అధికారులను ఉపకమిషనర్ ఆదేశిం చారు. వీటిపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరి శీలన పూర్తి చేసి, పరిష్కార చర్యలను తిరిగి ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు.

నేడు ఇఫ్తార్‌కు హాజరుకానున్న కేటీఆర్

బాలానగర్, మార్చి 17 : రంజాన్ పండుగను పురస్కరించుకొని ఓల్డ్ బో యిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట బడే మసీ ద్‌లో ఇఫ్తార్ విందుకు బీఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు హాజరు కానున్నారని ఓల్డ్ బోయి న్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, మైనార్టీలు హాజరు కావాలని తెలిపారు.

ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులు

మియాపూర్ : కొత్తగా లింగంపల్లి నుంచి ఉప్పల్‌కు అదనంగా 13 ఆర్టీసీ బస్సు లను సోమవారం నుంచి నడుపుతు న్నట్లు మియాపూర్ డిపో -2డీఎం వెంక టేశం తెలిపారు. ఐదు ఎలక్ట్రిక్రల్, ఐదు మెట్రో, మూడు ఏసీ బస్సులున్నాయని పేర్కొన్నారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీ కొత్త బస్సు సేవలను సద్విని యోగం చేసుకోవాలని డీఎం కోరారు.

పాత నేరస్తుడు బైండోవర్

జగద్గిరిగుట్ట : నేరస్తుల్లో మెరుగైన ప్రవర్తన కోసం ముందస్తు చర్యలు తీసు కుంటున్నట్లు జగద్గిరిగుట్ట సీఐ నరసింహ తెలిపారు. పాత నేరస్తుడైన టాటా బాబును కొత్తచట్టం భారత న్యాయ సంహిత ప్రకారం సోమవారం డీసీపీ సురేశ్‌కుమార్ వద్ద డీఐ అంజయ్య బైండోవర్ చేసినట్లు తెలిపారు.

నేడు హుండీ లెక్కింపు

మియాపూర్ : హైదర్‌నగర్ డివిజన్, నిజాంపేట్ రోడ్ సెవెన్‌హిల్స్ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్య క్రమం మంగళవారం నిర్వహించను న్నట్లు ఈవో సత్యనారాయణ సోమ వారం తెలిపారు. ఉదయం 10:30 గంటలకు పరకామణి ప్రారంభమవు తుందని భక్తులు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం



కృషికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

జీడిమెట్ల, మార్చి 17 : కాలనీ అభివృ ద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ కృషికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ఎన్. సత్యనారాయణ గౌడ్, కార్యవర్గ సభ్యులు సోమవారం కుత్బు ల్లాపూర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వివేకానంద్‌ని కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి సహాయ సహకారం, సంక్షేమ సంఘానికి మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్, రాజ్ కుమార్, మాజీ అధ్యక్షుడు బైరీశ్ గౌడ్, రామ్ రెడ్డి, మైస గౌడ్, కిశోర్ కుమార్, పూర్ణచందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో.. మైనార్టీల సంక్షేమం

రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న మహమ్మద్ గౌసుద్దీన్, సలావుద్దీన్

అల్లాపూర్, మార్చి 17: ముస్లిం మైనా ర్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆ ర్ఎస్ ప్రభుత్వానిదే అని మేడ్చల్ జిల్లా బీఆ ర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసు ద్దీన్ అన్నారు. రంజాన్ మాసంలో పేద ముస్లింలకు రాజీవ్‌గాంధీ నగర్ ఈ - బ్లాక్ అధ్యక్షుడు సలావుద్దీన్ 200 మందికి తన తోఫాలను సిద్ధం చేశాడు. తోఫాలను మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ సోమవారం రాజీవ్‌గాంధీ నగర్‌లో పంపిణీ చేశారు. గౌసుద్దీన్ మాట్లాడుతూ..గత పదేం డ్లలో బీఆర్ఎస్ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ పేద ముస్లింలకు కానుకలు అందిం చారని గుర్తు చేశారు.



కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

జగద్గిరిగుట్ట : కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న లక్ష్మీనాథ్

రూపాయికే గ్రాము ఆర్గానిక్ ఐస్‌క్రీమ్

సిటీ బ్యూరో, మార్చి 17 (నమస్తే తెలంగాణ): కేపీహెచ్‌బీలో ఒక రూపాయికే ఒక గ్రాము ఐస్‌క్రీమ్ అందించే ఔట్‌లెట్‌ను ఐస్‌బర్గ్ సంస్థ ప్రారంభించింది. కార్యక్రమానికి సినీ నటుడు మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలోనే మొట్టమొదటి ఏకైక ఆర్గానిక్ ఐస్ క్రీమ్‌ను అందజేస్తున్నామని ఐస్‌బర్గ్ ప్రతినిధులు తెలిపారు. తమ స్టోర్‌లో అన్ని రకాల ఫ్లేవర్స్ అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.



ఫుట్‌బాల్‌లో సెయింట్ మార్టిన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కుత్బుల్లాపూర్ : దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఫు ట్‌బాల్ జట్టు ' కురుక్షేత్ర ' జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ - 2025 టైటిల్‌ను గెలుచుకు న్నది. 16 జట్లు పాల్గొన్న టోర్నమెంట్‌లో సెయింట్ మార్టిన్ విజేతలుగా నిలిచారు. కళాశాల చైర్మన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, ప్రొఫెసర్, డైరెక్టర్ డాక్టర్ పి.సంతోష్ కుమార్ పాత్ర గెలుపొందిన జట్టును అభినందించి, అదే స్ఫూర్తిని కొనసాగించమని ప్రోత్సహించారు.

భిన్నరంగాల్లో పరిశోధనలు చేయాలి

కోర్సు ప్రారంభోత్సవంలో వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, యూఎస్ఏ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ బిజేంద్రకుమార్, కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, కన్వీనర్ హేమలత

కేపీహెచ్‌బీ కాలనీ : భిన్న రంగాల్లో పరి శోధనలు చేయడానికి విద్యార్థులు వెనక డుగు వేయకూడదని జేఎన్టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం వర్సిటీలో గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకాడమిక్ నెట్వర్క్ (జీఐఏఎన్) 2025. రసాయన అండ్ బయో సెన్సార్లలో నానో మెటీరియల్స్‌పై ఐదు రోజుల ప్రత్యేక కోర్సును ప్రారంభించారు. సోమవారం ఈ కోర్సును వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటే శ్వరరావు, యూఎస్ఏ ఎలిజబెత్ యూనివ ర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ బిజేంద్రకు మార్, వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ నరసింహా రెడ్డి, ప్రోగ్రాం కో - ఆర్డినేటర్ ఈ.హేమలత ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. నానో టెక్నాలజీ మౌలిక సూత్రాలు, గ్రాఫిన్, కార్బన్ నానో ట్యూబ్ వంటి అదనాధన పదా ర్థాలు, రసాయన అండ్ బయోసెన్సింగ్ రంగాల్లో టెక్నాలజీని వినియోగించడం జరు గుతుందన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకొని పరిశోధనలు చేయాల న్నారు. ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం లో సిద్ధాం తంతో పాటు ప్రయోగాత్మక శిక్షణ అందిం చడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని మెరు గుపరచడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులు పరిశోధ కులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 17 : కూకట్ పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ-రూ పాయలు) కింది విధంగా ఉన్నాయి.టమాట 11, వంకాయ 18, బెండకాయ 45, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 23, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 50, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 40, చిక్కుడు 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 23, కీరా 15, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 70, ఉల్లిపొరక 35, ఉల్లి గడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకా యలు(12) 50 నుంచి 60, మునగ కాయ(1) 6 నుంచి 8, పచ్చి బఠాని 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 140, కరివే పాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజా ర్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు

జగద్గిరిగుట్ట మార్చి 17: రంగారెడ్డి నగర్ డివిజన్, గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాల పదో తరగతి విద్యార్థులకు పే బ్యాక్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పరీక్ష కిట్లు అందజేశారు. హెచ్ఎం వెంకట రాములు, సంఘం ప్రతినిధులు వీరయ్య, సామ్సన్, పరుశురాం, ప్రదీప్, నవీన్ పీతల కుమార్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్, మార్చి 17 :కొంపల్లి మున్సిపల్ పరిధి జడ్పీహెచ్ఎస్‌లో 10వ తర గతి విద్యార్థులకు క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్, జామెంట్రీ బాక్స్, పెన్స్ అందచేశారు. ఫెడరేషన్ అధ్య క్షుడు సుధీర్ వర్మ, సభ్యులు కృష్ణంరాజు, సుధీర్ రుద్రరాజు, సంతోష్ వర్మ, ప్రశాంత్, జంపన కిరణ్, దినేశ్, రవితేజ క్షత్రియ కల్చ రల్ అసోసియేషన్ కొంపల్లి సభ్యులు హరి, సుధీర్ పాల్గొన్నారు.

మియాపూర్ : కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కోకో నట్ గ్రో అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు కార్పొరేటర్ శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో వివేకానంద రెడ్డి, గంగరాజు యాదవ్ ,శ్రీనివాస్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,మిథిల, రవిశంకర్ ,రమేశ్ ,పనిరామ్ ,పవన్ ,వంశీ ,పాండు పాల్గొన్నారు.

బాలానగర్ : మహిళలు అన్ని రంగాలో రాణించాలని ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్, బాలనగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి అన్నారు. నిర్మల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

అధికారులు కూల్చిన చోటే..
దర్జాగా వెలసిన నిర్మాణం

దుండిగల్ : రోడ్డు ఆక్రమించి అడ్డంగా నిర్మాణం చేపట్టినా.. రెవెన్యూ అధికా రులు చర్యలు తీసుకునేందుకు వెనక డుగు వేయడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ చోట నిర్మించిన గదులు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయం టూ.. అధికారులు కూల్చివేశారు. మరి ఏం జరిగిందో కానీ.. రాత్రికి రాత్రి నిర్మాణం పూర్తి చేశారు కొందరు. వివ రాల్లోకి వెళ్తే.. గండిమైసమ్మ - దుండిగల్ , సర్వేనం. 120, డీ.పోచంపల్లిలోని డాక్టర్ బస్తీలో కొందరు రోడ్డును ఆక్ర మించి రూములు నిర్మించారు. ఇబ్బం దులు పడుతున్నామంటూ స్థానికులు ఫిర్యాదు చేయగా అప్పటి అధికారులు నిర్మాణాన్ని నేల మట్టం చేశారు. రెండు మూడు ఏండ్ల క్రితం ఈ ఘటన జరగగా మళ్లీ అక్కడ రెండు నిర్మాణా లను చేపట్టి రాత్రికి రాత్రి కొందరు పూర్తి చేశారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

దుండిగల్, మార్చి 17: డీసీఎం డ్రైవర్ అదృశ్యమైన ఘటన సూరారం పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాష్ నగర్ డివి జన్ పరిధి, సూరారం కాలనీలోని మరాఠీ బస్తీలో ఓబన్ భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. డీసీఎం డ్రైవర్ గా పనిచేసే ఓబన్ ఈనెల 6 న డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇదే విషయమై లారీ యజమానిని కుటుంబ సభ్యులు ప్రశ్నించగా ఓబన్ తన వద్దకు రాలే దని తెలిపాడు. దీంతో బంధువులు, స్నేహి తుల ఇండ్లలో ఆరా తీసినప్పటికీ ఫలితం లభించలేదు. ఓబన్ కొడుకు శుభం ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో కూరగాయలు విక్రయించే మహిళ..

సూరారం కాలనీ లోని సాయిబాబా నగర్, పాండు బస్తీకి చెందిన చౌహాన్ రమేశ్, మీనాక్షి దంప తులు. చౌహాన్ రమేశ్ వ్యాపారం చేస్తుండగా, మీనాక్షి కూరగా యలు షాపు నిర్వహిస్తుంది. ఈ నెల 16వ తేదీన (ఆదివారం) మీనాక్షి ఇంట్లో ఎవరికి చెప్పకుండా కూరగాయల షాప్‌కు వెళ్లకుండా బయటకు వెళ్లింది. సాయంత్రం ఇంటికి చేరు కున్న రమేశ్ చౌహాన్ మీనాక్షి గురించి ఇంట్లో ఆరా తీయగా మధ్యాహ్నమే ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు మీనాక్షి సెల్‌కు ఫోన్‌చేయగా లిఫ్ట్ చేయ కుండా బ్లాక్ చేసింది. మళ్లీ రాత్రి 11 గంటల ప్రాంతంలో ఫోన్ లిఫ్ట్ చేసి తనను మర్చిపో వాలని భర్తకు మెసేజ్ చేసి స్విచ్ ఆఫ్ చేసింది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీఎన్ఆర్ వీజేఐఈటీ కళాశాలలో..

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతి నగర్ పరిధిలోని విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాలలో సోమ వారం సెంటిలేషన్జ్ -25 పేరిట వార్షిక సాంస్కృతిక ఉత్సవం నిర్వహించారు. ముఖ్యఅతి థిగా సినీ నిర్మాత సాహు హాజరు కాగా గౌరవ అతిథిగా నృత్య దర్శకురాలు అనీ మాస్టర్ పాల్గొన్నారు. కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య డా.సీడీ నాయుడు, కళాశాల సంచాల కులు డా. చెన్నకేశవరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరించండి

బాలానగర్ : తాగనీటి సమస్యలను పరిష్క రించాలని జలమండలి అధికారులను ఫతేన గర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ కోరారు. జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్‌ను కలిసి నీటి సరఫరాపై చర్చిం చారు. కార్యక్రమంలో బిక్షపతి, సురేంద్ర నాయుడు, కిరణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో మెరుగైన వైద్య సేవలు

శేరిలింగంపల్లి : కృత్రిమ మేధతో మెరు గైన వైద్య సేవలు అందుతాయని ఐఎస్బీ డీన్ ప్రొ. మదన్ పిల్లుట్ల అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని కాంటినెంటల్ హాస్పిటల్ లో ఏర్పాటైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంచ్ కార్యక్రమంలో కాంటినెంటల్ హాస్పిటల్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.